నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

- ఏడీఆర్ మల్లారెడ్డి
- పాలెం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో విత్తన మేళా
- అంచనాకు మించి హాజరైన అన్నదాతలు
- అన్నం, విత్తనాల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు

రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఏడీఆర్ మల్లారెడ్డి

బిజినేపల్లి, మే 24 : రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుంటేనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం పాలెంలోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో రైతులకు విత్తనమేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ సాగు చేయాలన్నారు. నాణ్యమైన విత్తనాలను అందించే దిశగా పరిశోధనా స్థానాలు కృషి చేస్తాయన్నారు. ప్రధాన పంటలైన వేరుశనగ, వరి, తెల్ల జొన్న, పచ్చ జొన్న, మినుములు, కంది, పెసర్లు, ఆముదం, ఉలువలు, రాగి, కొర్రలు, సజ్జ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జూన్‌లో నైరుతి రుతుపవనాలు తెలంగాణలో ప్రవేశిస్తున్నాయని.. నేల చలువకు వచ్చాకే విత్తుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో శాస్త్రవేత్తలు చర్చాగోష్ఠి నిర్వహించారు. తెగుళ్లను సరైన సమయంలో గుర్తించి తగిన యాజమాన్య పద్ధతులను చేపట్టినప్పుడే ఆశించిన దిగుబడిని పొందవచ్చన్నారు. వానకాలం సాగులో పాటించాల్సిన వివిధ యాజమాన్య పద్ధతులు, వివిధ పంటల్లో మొదటి దఫాలో వేయాల్సిన ఎరువుల గురించి వివరించారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ పుష్పావతి, నాబార్డు డీడీఎం మనోహర్‌రెడ్డి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ భరత్‌భూషణ్ రావు, కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, పూర్ణచంద్రారెడ్డి, శాస్త్రవేత్తలు, రైతులు ఉన్నారు.

ఎండలోనే నిరీక్షించిన రైతులు..

300 జనాభా సామర్థ్యం ఉన్న ఆడిటోరియంలో మేళాను ఏర్పాటు చేయగా.. దాదాపు వెయ్యి మందికి పైగా రైతులు హాజరయ్యారు. కుర్చీలు లేకపోవడంతో నిలబడే శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను విన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు మేళాకు వచ్చి అన్నం కోసం ఇబ్బందులు పడ్డారు. టోకెన్ల కోసం, సీడ్ గోదాం వద్ద రైతులు ఎండలోనే లైన్‌లో నిల్చొని తోసుకుంటూ విత్తనాలను తీసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. సమావేశ ప్రాంగణంలో నీడ కోసం కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో అన్నదాతలు అసహనానికి గురయ్యారు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా.. అధిక సంఖ్యలో రైతులు హాజరు కావడం వల్లనే ఇబ్బందులు తలెత్తాయన్నారు. సరిపడా విత్తనాలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నేటి నుంచి ప్రతి రోజూ కార్యాలయానికి వచ్చి విత్తనాలను తీసుకెళ్లొచ్చని సూచించారు.

సీడ్ గోదాం వద్ద ఎండలో నిలబడిన రైతులు

అన్నంకోసం అవస్థలు పడుతున్న రైతులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, మే 24 : మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కృష్ణయ్య, జంగయ్య కుటుంబాలను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, బాలాజీసింగ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కల్వకుర్తిరూరల్, మే 24 : గ్రామాల్లో నెలకొనే సమస్యలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని కల్వకుర్తి మండల ఎంపీవో దేవేందర్ సూచించారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తాండ్ర, ఎల్లికల్, జంగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో పర్యటించారు. వర్షాల దృష్ట్యా గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో సేకరించే చెత్తను తడి, పొడి చెత్తలుగా వేరుచేసి వాటి ద్వారా ఆదాయాన్ని పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు మల్లేశ్, అభినవ్, కృష్ణ ఉన్నారు.

సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

బల్మూరు, మే 24 : ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సీనియర్ మేట్లను నూతన జీపీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని అ సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జీపీల్లో ఆరేండ్లుగా సీనియర్ మేట్లు ఉపాధి కూలీల వివరాలు, వారి బాగోగులు చూస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మేట్లు శంకర్, కృష్ణయ్య, కొండల్, చందు, రాముడు ఉన్నారు.

వైభవంగా వార్షికోత్సవ పూజలు

బాణాల గ్రామంలో మకరతోరణం ఊరేగింపు చేస్తున్న భక్తులు

బల్మూరు, మే 24: మండలంలోని బాణాల గ్రామం అనందగిరిలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ పూజలు శుక్రవారం ఆలయ కమిటీ అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. స్వామివారికి గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మారెడ్డి వెండికిరీటం, శ్రీకాంత్ షరగోపురం, తావుర్యానాయక్ మకరతోరణం బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిత వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పద్మధారాసింగ్, విష్ణు, రమేశ్‌నాయక్, మల్లేశ్, భాస్కర్, నిరంజన్, రమేశ్, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా పవర్ జనరేటర్

నిరుపయోగంగా ఉన్న జనరేటర్

కల్వకుర్తిరూరల్, మే 24 : కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాల య ఆవరణలో ఉన్న పవర్ జనరేటర్ నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికారులు వీడి యో కాన్ఫరెన్స్ కార్యక్రమాల నిమిత్తం రూ.లక్షలు వెచ్చించి జెనరేటర్‌ను తెప్పించారు. జెనరేటర్ సంవత్సరాలు గడుస్తున్నా వినియోగంలోకి తీసుకురాకపోవడంతో అదికాస్తా నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న జెనరేటర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

26న గణితంపై ఉచిత శిక్షణ

కొల్లాపూర్ రూరల్, మే 24: కొల్లాపూర్ పరిసర గ్రామాల విద్యార్థులకు రత్నగిరి పౌండేషన్ ఆధ్వర్యంలో మాథ్స్ సబ్జెక్టుపై ఈనెల 26వ తేదీన ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల్లో మాథ్స్‌పై ఉన్న భయాన్ని పోగొట్టి దానిపట్ల ఆసక్తి కల్గించేలా ఆర్థమెటిక్ రీజనింగ్ ట్రైనర్ వెంకటేశ్‌తో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలోని హాల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కల్వకుర్తి రూరల్, మే 24 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కల్వకుర్తి మండలంలోని గుండూరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా ఇసుకను, తవ్విన, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

బాధితులకు పరామర్శ

అచ్చంపేట, మే 24 : పట్టణంలోని సాయినగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లాలుయాదవ్, ఆంజనేయులు యాదవ్‌పై బాలరాజు, లింగం దాడి చేశారని ఎస్సై రాము తెలిపారు. గాయపడిన వారిని అచ్చంపేట దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. వీరిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు పలువురు పరామర్శించారు. దాడికి కారణమైన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నందీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, మే 24 : మండలంలోని వడ్డెమాన్‌లోని నందీశ్వరాలయాన్ని శుక్రవారం ఉజ్జయిని పీఠాధిపతి సిద్ధిలింగ రాజదేశి కేంద్ర శివాచార్య మహాస్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శివలింగానికి పంచామృతం, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథశాస్త్రి, శ్రీశైలం దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు శ్రీశైలం, భూమయ్య, శాంతాకుమార్, శంకరయ్య, ఆలయ చైర్మన్ గోపాల్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

వెల్దండ, మే 24 : వెల్దండ మండలం బైరాపూర్‌లో నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

- పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం
- 27న రైతులు, గ్రామస్తులతో చర్చావేదిక
- ఎమ్మెల్యే వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు/ఉప్పునుంతల, మే 24: గ్రామాల్లో నెల్లకొన్న ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరిద్దామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అరుణ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా విద్యుత్, తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. మండలంలో వివిధ పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అధికారులు బాధ్యతగా పనిచేస్తేనే గ్రామా లు అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముం దుకు సాగుతాయన్నారు. బల్మూరు, అ మ్రాబాద్ మండలాల్లో త్వరలో కృషి విజ్ఞా న కేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు సకాలంలో ఏక రూప దుస్తులు అందజేయలన్నారు. జినుకుంట గేట్ నుంచి పోలెపల్లి మీదుగా రామగిరి వరకు 2018లో బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తే ఇప్పటి వరకు పనులు చేయడం లేదన్నారు. గుత్తేదారు వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయలన్నారు. బల్మూరు నుంచి మహదేవ్‌పూర్ వరకు బీటీ రోడ్డు వేస్తుంటే కొందరు అడ్డుపడడం సబబు కదాన్నారు. నక్షలో ఉన్నట్లే రోడ్డు వేస్తున్నారని, పనులను ఆపాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 27న అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో ఉమాహేశ్వర రిజర్వాయర్‌పై బల్మూరు, అనంతవరం రైతులు, గ్రామస్తులు, ప్రాజెక్టు ఇంజినీర్లతో చర్చా వేదిక ఏర్పాటు చేసి రైతులు, అధికారుల అభిప్రాయలు తీసుకొని ఎక్కువ నష్టం జరుగకుండా ప్రాజెక్టు నిర్మాణం చేస్తామన్నారు. గ్రామలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. అలాగే ఉప్పునుంతల మండలంలోని పెనిమిళ్లలో శుక్రవారం నిర్వహించిన బొడ్రాయి మొదటి వార్షికోత్సవానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్ని బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. సమావేశంలో తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీటీసీలు నారాయణ, ఆంజనేయులు, సురేందర్, అంకులయ్య, కరీం, లక్ష్మీదేవమ్మ, శాంతమ్మ, ఏఈలు మధుబాబు, శ్రీనివాసులు, అధికారులు రామరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మి, పరశునాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వీరయ్య, వెంకటయ్య, ప్రతాప్‌రెడ్డి, రాజు, అధికారులు ఉన్నారు.

శ్రీధర్ రెడ్డి కేసును సీబీఐకి అప్పగించాలి

- బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుమార్ మాదిగ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుమార్ మాదిగ

కొల్లాపూర్ రూరల్, మే 24: చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో జరిగిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి హత్య కేసును సీబీఐకి అప్పగించాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నార్లాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో వరు స హత్యలతో పోలీసులపై నమ్మకం పో యిందన్నారు. రాజకీయ ప్రేరణతోనే శ్రీధ ర్‌రెడ్డి హత్య జరిగిందని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని, దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో స్థానిక దళిత నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform General Public, under instructions of my client namely Devarapaga Shanthakumari w/o Laxmaiah, age: 57 yrs,Occ:Govt. employee, r/o H.No.15-111/7/C/, New Teachers Colony,Nagarkurnool town Municipality, Nagarkurnool Mandal, Nagarkurnool District,that my client has purchased a plot No.22 admeasuring 233.33 Sq.yds equivalent to 195.09 Sq.mts, in Sy.No.326 at Nagarkurnool town and Mandal, by virtue of Regd.Sale deed No.8609/2018,dt. 17-12-2018, and he has lost/misplace the original Link document i.e. Regd.Sale deed No.3275/ 1992, dt. 4-12-1992, registered at SRO, Nagarkurnool of said open plots, at RTC Bust at Nagarkurnool, and it could not be traced out, despite of all efforts. My client requests to hand over the original Regd.Sale deed No.3275/ 1992, dt. 4-12-1992 to my client , if it is traced out. That my client intends to obtain loan over the property covered under the Regd. Sale deed No.8609/ 2018,dt. 17-12-2018 and certified copy of link document i.e. Regd.Sale deed No.3275/1992, dt. 4-12-1992, along with other documents, from the State Bank of India, Nagarkurnool Branch, Nagarkurnool District. My client hereby invites objections or claims if any over the above said property covered under missed link document i.e Regd. Sale deed No.3275/1992, dt. 4-12-1992, and original Regd.Sale deed No.8609/2018, dt. 17-12-2018, alongwith some other documents, within three (3) days from the date of this publication, and thereafter no claims or objections will be entertained, and the State Bank of India, Nagarkurnool Branch will proceed further to grant loan to my client based on the title documents available.

Sd/- S.SHYAM PRASAD RAO
ADVOCATE & PUBLIC NOTARY
NAGARKURNOOL TOWN & DIST.
Cell No.9440249872

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్
- కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

కొల్లాపూర్ రూరల్, మే 24: కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు ఇప్పించేలా చూడాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం ఆయన కొల్లాపూర్ పట్టణంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదనపు కలెక్టర్ సీతారామారావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 202 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా 148 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 6,212 మంది రైతుల నుంచి 36,560 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 3,968 రైతులకు రూ. 50.11కోట్లు రైతులకు చెల్లించామన్నారు. ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, తాసీల్దార్ శ్రీకాంత్ ఉన్నారు.

గ్రామ వనరులపై కేంద్ర బృంద అధ్యయనం

మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 24: జిల్లాలోని 5 గ్రామాల్లో ప్రజల ఆర్థిక స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై కేంద్ర సెక్రటేరియట్ పరిధిలోని వివిధ శాఖల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు అధ్యయనం చేసినట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారుల బృందం సభ్యులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలో ఎంపిక చేసిన ఐదు గ్రామాల్లో గత నాలుగు రోజులుగా గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి మండల, గ్రామ స్థాయి అధికారులతో సమావేశమై పలు అంశాలపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ మండలంలోని చందుబట్ల, గన్యాగుల, బిజినేపల్లి మండల కేంద్రం, తాడూరు మండలం అల్లాపూర్, తెలకపల్లి గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందుతున్న తీరును బృందం సభ్యులు కలెక్టర్‌కు వివరించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల్లో సాగునీటి వనరులతో వ్యవసాయం, ఉద్యాన పంటలతో ప్రజల జీవన స్థితిగతులు , విద్య, వైద్యం, రవాణా స్థితిగతులు మెరుగుపడ్డాయని తెలిపారు. అంతకు ముందు కేంద్ర బృందం సభ్యులు తాము పరిశీలించిన అంశాలు, సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన నివృత్తి చేశారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

కోడేరు, మే 24: మండలంలోని ఎత్తం, కొండ్రావుపల్లి, నర్సాయపల్లి, మైలారం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసీల్దార్ విజయ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని గ్రామాల్లో వ్యాపారులు, దళారులకు విక్రయించి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. ఆయన వెంకట ఆర్ఐ జంబులయ్య తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్

నాగర్‌కర్నూల్, మే 24: జిల్లాలో శుక్రవారం నిర్వహించి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు పరీక్షా కేంద్రాల్లో 2,365 మంది విద్యార్థులకు గానూ 2,166 మంది హాజరైనట్లు కోఆర్డినేటర్ కమర్ షాజహాన్ సల్తానా తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ఊర్కొండ, మే 24 : మండలంలోని ముచ్చర్లపల్లికి చెందిన బుచ్చన్న అనారోగ్య సమస్య తో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ జిల్లా కూటే, కబడ్డీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేల ఆర్థిన సాయం అందజేశారు. ఆయన వెంట నరేశ్, ఆనంద్ ఉన్నారు.

జంతు హింసను అరికట్టాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, మే 24: జంతు హింసను నివారించి, జంతు సంరక్షణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతు సంరక్షణ కమిటీ సభ్యులు త్వరలో జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని జంతువులను అక్రమంగా తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం ఆవులను తరలించడం నిషేధమని, 14 ఏండ్లు దాటిన మగ జంతువులను మాత్రమే రవాణా చేయడానికి సంబంధిత పశువైద్యుడి ధ్రువీకరణ అవసరమని తెలిపారు. మార్కెటింగ్ అధికారులు జిల్లాలో జరిగే సంతల్లో పశువులను కొని తీసుకుపోయే వారిని రైతులా లేదా వ్యాపారులా గుర్తించి సంబంధిత అధికారులకు తెలుపాలని సూచించారు. పోలీస్‌శాఖ అధికారులు జిల్లాలో చెక్ పోస్టుల ఏర్పాటు చేయాలని, రవాణాలో ఆవులు, లేగ దూడలను గుర్తిస్తే మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలన్నారు. పశువులను అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. రవాణాశాఖ అధికారులు పశువులను తరలించే వాహనాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలని, పశువులను తరలించే వాహనాల్లో సరిపడా స్థలం ఉందో లేదో గుర్తించాలని, ప్రత్యేక పర్మిట్ ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు జంతువులు, పక్షుల మీద జాలి, దయా, కరుణ చూపే విధంగా కథల రూపంలో, భూమిపై జీవించే హక్కు వాటికి కూడా ఉందని తెలిసేలా అవగాహన కల్పించాలని విద్యాశాఖాధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి రమేశ్, డీఎస్పీ శ్రీనివాసులు, డీఈవో గోవిందరాజులు, అసిస్టెంట్ ఎంవీఐ మహేశ్, ఎఫ్ఆర్‌వో శరత్‌చంద్రారెడ్డి, వ్యవసాయాధికారి చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

బీఆర్ఎస్‌లో చేరిన లింగారెడ్డిపల్లి గ్రామ యువకులు

వెల్దండ, మే 24 : మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువనాయకులు సిరాజ్, అల్లాజీ, జావేద్, షరీఫ్, రియాజ్, ఆరీఫ్, ఆంజనేయులు, అల్లాజీ, మల్లేశ్, శేఖర్, రవియాదవ్ బీఆర్ఎస్ పార్టీలో నాయకులు సోమయ్య, కొండల్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజు పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహముదిరాజ్, శ్రీనువాసులు, తిరుపతిరెడ్డి ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

పెద్దకొత్తపల్లి, మే 24: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని దేవునితిర్మలాపూర్‌లో చోటు చేసుకున్నది. ఎస్సై సతీశ్ కథనం మేరకు గ్రామానికి చెందిన మత్స్యకారుడు బాలస్వామి (50) శుక్రవారం తెల్లవారు జామున గ్రామ సమీపంలోని చెరువులో చేపల వేటకు వెళ్లాడు. ప్రమాద వశాత్తు వలకు చుట్టుకొని నీటిలో మునిగి మృతి చెందాడు.

మృతుడి భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీ

- ముగ్గురి దుర్మరణం
- ఆటోను ఓవర్‌టేక్ చేసే క్రమంలో ప్రమాదం
- ఆమనగల్లు మండలం రామునుంతల సమీపంలో ఘటన

బండారి శివకృష్ణ వరప్రసాద్ గౌడ్, మేఘావత్ నిఖిల్, బుర్ర మణిదీప్‌గౌడ్ (ఫైల్)

కల్వకుర్తి, మ